# నాలుగేళ్లు కష్టపడితే బంగారు భవిష్యత్తే

## విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దుతాము

## వాగేశ్వరీ ఓరియెంటేషన్ లో సెక్రటరీ శ్రీనివాస రెడ్డి




తిమ్మాపూర్, జనతా న్యూస్ బీటెక్ లో చేరిన విద్యార్థులు నాలుగేళ్లు కష్టపడి చదివితే వారికి బంగారు భవిష్యత్తు ఉంటుందని, విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్ది ఉద్యోగావకాశాలు కల్పించడమే లక్ష్యంగా వాగేశ్వరీ ఇంజినీరింగ్ కళాశాల యాజమాన్యం, లెక్చరర్లు కృషీ చేస్తారని వాగేశ్వరీ ఇంజినీరింగ్ కళాశాల జనరల్ సెక్రటరీ గంధ్ర శ్రీనివాసరెడ్డి తెలిపారు. సోమవారం కళాశాల ఆడిటోరియంలో బీటెక్ మొదటి సంవత్సరం విద్యార్థులకు ఓరియెంటేషన్ ప్రోగ్రాంను జ్యోతిప్రజ్వలన చేసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జనరల్ సెక్రటరీ గంధ్ర శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ... వాగేశ్వరీ విద్యా సంస్థలను నమ్ముకుని జాయిన్ అయిన విద్యార్థులకు పూర్తి భరోసా కల్పిస్తామని అన్నారు. తప్పకుండా క్రమశిక్షణతోపాటు నాణ్యమైన విద్యను, బాషా నైపుణ్యాలను విద్యార్థులకు అందజేస్తామని తెలిపారు. కళాశాలలో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ ల్యాబ్స్ ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. నాలుగేళ్ల కాలంలో విద్యార్థులు ఉద్యోగాలతో బయటకు వెళ్లేలా ప్రణాళిక ప్రకారం విద్యా బోధన చేస్తూ, నైపుణ్యాలను నేర్పుతూ ముందుకు సాగుతామని భరోసా ఇచ్చారు. విద్యార్థులు తప్పకుండా కళాశాలకు హాజరు కావాలని, ఫ్యాకల్టీ చెప్పిన విషయాలను పాటించాలని సూచించారు. నాలుగేళ్లు విద్యార్థులు కష్టపడితే బంగారు భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల జాయింట్ సెక్రటరీ దావ శ్రీనివాస రెడ్డి, డైరెక్టర్లు విశ్వనాథ్ వినోద్, చిట్టిరెడ్డి ప్రకాష్ రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీనివాస్, హెచ్వోడీలు ఎన్ చంద్రమౌళి, వెంకటరెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, కే.చంద్రమౌళి, రాజేష్, విజయ్ కుమార్, అకాడమిక్ కో ఆర్డినేటర్ సంధ్యారాణి, ఫ్యాకల్టీ, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కోరుట్లలో వర్షాలకు కూలిన రెండు ఇండ్లు

## తప్పిన పెను ప్రమాదం

**కూలిన ఇండ్లను సందర్శించిన జువ్వాడి నర్సింగ్ రావు**



కోరుట్ల, జనతా న్యూస్: కోరుట్ల పట్టణంలో బండపల్లి 30 వార్డులో గత కొద్దిరోజుల కురుస్తున్న భారీ వర్షాల వలన రెండు ఇండ్లు కూలిపోయాయి ఇంటి యజమానులు ఎండి అమిరుద్దీన్, ఎండి లతీఫ్, అప్రమత్తంగా ఉండడం వలన ప్రమాదం తప్పింది. ఈట్టి కూలిన ఇండ్లను కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు,తహసిల్దార్ కృష్ణమోహన్, కమిషనర్ రవీందర్ కలిసి సందర్శించారు తక్షణ ఆర్థిక సహాయాన్ని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వపరంగా అన్ని విధాల ఆదుకుంటామని ప్రభుత్వం ద్వారా తక్షణ సహాయం కింద 1 లక్ష 20 వేల అందజేయాలని తాహసిల్దార్ కమిషనర్ లను కోరారు. ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు, తోపాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గోదారమ్మకు పూజలు నిర్వహించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వడి కృష్ణారావు

కోరుట్ల, జనతా న్యూస్: ఉత్తర తెలంగాణ ప్రాంతానికి వర ప్రధాయి ని అయిన శ్రీరాంసాగర్ ప్రాజెక్టు వద్ద రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వడి కృష్ణారావు,ఈ రోజు గోదారమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఎగువన మహారాష్ట్రలో భారీ వర్షాలు కురవడం గోదావరి నది ఉధృత ప్రవాహం తో శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు నిండుకుండలా మారింది దీంతో వరద గేట్లు ఎత్తి నీటిని దిగువ ప్రాంతానికి వదిలారు. ఈ సందర్భంగా జువాడి కృష్ణారావు కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పోచంపాడు లోని శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు వద్ద గోదావరి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బాణాసంచా పేల్చి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు,వెంట కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు పన్నాల అంజిరెడ్డి, మెట్టుపల్లి కోరుట్ల బ్లాక్ కాంగ్రెస్ కమిటీల అధ్యక్షులు అల్లూరి మహేందర్రెడ్డి, పెరుమళ్ళ సత్యనారాయణ, జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు గడ్డం వెంకటేశం గౌడ్, కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, శ్రీనివాస్, కొమిరెడ్డి లింగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# సర్దార్ సర్వాయి పాపన్నకు ఘన నివాళులు

జనత న్యూస్ బెజ్జంకి : మండల కేంద్రంలో సోమవారం సర్దార్ సర్వాయి పాపన్న 375 వ జయంతి వేడుకలను మండల గౌడ సంఘం అధ్యక్షులు చెప్యాల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో మండల గౌడ కులస్తులు ఘనంగా నిర్వహించారు. సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు సమర్పించి వివిధ గ్రామాల గౌడన్నలు నివాళులు అర్పించి ఆయన స్మృతులను కొనియాడారు. ఈ సందర్భంగా గౌడ సోదరులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ట్యాంక్ బండి పై నెలకొల్పుతున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి , బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న కేవలం గౌడ కులస్తుల కోసమే కాకుండా బహుజనల కోసం , నిరంకుశ రాజరిక వ్యతిరేకానికి, మొగల్ రాజుల దోపిడీకి వ్యతిరేకంగా బహుజన రాజ్యం కోసం నిరంతరం పోరాటం చేసి, గోల్కొండ కోటను కైవసం చేసుకున్న యోధుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం మండల గౌరవ అధ్యక్షులు బొనగం లక్ష్మీనారాయణ గౌడ్, ఉపాధ్యక్షులు బుర్ర తిరుపతి గౌడ్,



దాచారం మాజీ సర్పంచ్ పెంట మీద శ్రీనివాస్, ఏఎంసీ డైరెక్టర్ పులి సంతోష్, బుర్ర రాజయ్య గౌడ్, బుర్ర లింగం గౌడ్, బొనగం రాజేశం గౌడ్, ఆంజనేయులు, తాళ్లపల్లి భీమయ్య గౌడ్, పులి రమేష్ గౌడ్, బుర్ర భూమేష్ గౌడ్, వడ్లకొండ మురళి గౌడ్, కత్తి రమేష్ గౌడ్, బండి పల్లి నరేష్, చెప్యాల లక్ష్మణ్, ప్రశాంత్, రాములు, వివిధ గ్రామాల గౌడ సోదరులు అధిక సంఖ్యలో జయంతి వేడుకల్లో పాల్గొన్నారు.

# ముల్కనూర్ మోడల్ స్కూల్ విద్యార్థినులకు జిల్లా కలెక్టర్ ప్రశంస



కరీంనగర్, జనతా న్యూస్: చిగురుమామిడి మండలం ముల్కనూర్ మోడల్ స్కూల్ విద్యార్థినిలు స్నేహిత కార్యక్రమంలో భాగంగా గుడ్ టచ్-బ్యాడ్ టచ్ రెస్పాండింగ్ డాల్ ప్రాజెక్టును అటల్ టింకరింగ్ ల్యాబ్లో రూపొందించారు. సోమవారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ముందు ఈ ప్రాజెక్టును ప్రదర్శించగా వారు కొన్ని మార్పులను సూచిస్తూ మార్గదర్శనం చేశారు. ప్రాజెక్టులో ముఖ్యంగా వాయిస్ రికార్డింగ్ ద్వారా గుడ్ టచ్ బాడ్ టచ్ కు సంబంధించిన విషయాలన్నింటినీ నిక్షిప్తం చేయాలని, బ్యాడ్ టచ్ చేసిన వారి వివరాలను నమోదు చేసుకునే విధంగా రూపొందించాలని సూచించారు. పాఠశాలలోని బాలురందరూ గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పట్ల అవగాహన కలిగి ఉండేలా కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ప్రాజెక్టును రూపొందించిన J.వైష్ణవి , P అను శ్రీ, గైడ్ టీచర్లు N.కొండల్ రెడ్డి, PGT, V.ముక్తి ప్రసాద్ పీజీటీ, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ శ్రీమతి హర్జిత్ కౌర్ ను కలెక్టర్ ప్రశంసించారు.

# కేంద్ర ప్రభుత్వాన్ని బదనాం చేయడమే కాంగ్రెస్ లక్ష్యం

**రాష్ట్ర కిషన్ మోర్చా కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి.**



జనత న్యూస్ బెజ్జంకి : యూరియా కొరతపై రైతులను తప్పుదారి కాంగ్రెస్ ప్రభుత్వం పట్టిస్తుందని రాష్ట్ర కిషన్ మోర్చా కార్యదర్శి కరివేద మైపాల్ రెడ్డి సోమవారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇబ్బందులు కలగకుండా రాష్ట్రానికి 3లక్షల మెట్రిక్ టన్నులు ఎక్కువ యూరియాను రాష్ట్రానికి సరఫరా చేసిందని, అయినా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని బదనాం చేయడమే లక్ష్యంగా, రాష్ట్రంలో యూరియా కొరత ఉందని, కేంద్రం యూరియా సప్లై ఆపిందని తప్పుడు ప్రచారం చేస్తుందని దుయ్యబట్టారు. ప్రధానమంత్రి నిరంతరం రైతు సంక్షేమాన్ని కోరుకునే మనస్తత్వం ఉన్న వ్యక్తి అని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఎన్నికల హామీలో ఇచ్చిన హామీలను పక్కదారి పట్టించడానికి బిజెపి పార్టీని, కేంద్ర ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తుందని పేర్కొన్నారు. రైతులకు ఇచ్చిన హామీలు రాష్ట్ర ప్రభుత్వం అమలుపరచాలని హెచ్చరించారు.

# యూరియా కొరత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యం

**బిఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షులు బిగుళ్ల మోహన్.**



జనత న్యూస్ బెజ్జంకి : కాంగ్రెస్ పాలనలో రైతులు సాగుచేసిన పంటలకు యూరియా అందించలేని దౌర్భాగ్యం నెలకొందని బిఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షులు బిగుళ్ల మోహన్ సోమవారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బి ఆర్ ఎస్ 10 సంవత్సరాల పాలనలో ఒక్క రైతు కూడా రోడ్ ఎక్కిన దాఖలాలు లేవన్నారు. కెసిఆర్ రైతు సంక్షేమాన్ని కోరితే, కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని నిర్వీర్యం చేస్తుందని ఆరోపించారు. నిత్యం మండల కేంద్రంలో రైతులు యూరియా కోసం పడిగాపులు కాస్తున్నారని, పంటకు సరిపడా ఎరువులు అందించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందాయి అని విమర్శించారు. రైతుల గోసలు, కష్టాలు కాంగ్రెస్, బిజెపి ప్రభుత్వాలకు పట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు అన్యాయం జరిగితే నిరంతరం రైతుల పక్షాన పోరాటాలకు సదాసిద్ధంగా పార్టీ ఉంటుందని తెలిపారు.

## టెంపుల్ కు సౌండ్ సిస్టం వితరణ చేసిన భక్తులు



జనత న్యూస్ బెజ్జంకి : హైదరాబాద్ కు చెందిన జంగిలి అనిరుద్ మరియు జ్వాలాదీత్య లు వారి తాత అమ్మలు కీర్తిశేషులు నరసింగారావు లక్ష్మమ్మ ల జ్ఞాపకార్థం సోమవారం బెజ్జంకి లక్ష్మీనరసింహస్వామి ఆలయముకు 50వేల రూపాయల విలువగల సౌండ్ సిస్టం ను విరాళంగా ఇచ్చారని ఆలయ కమిటీ చైర్మన్ జెల్ల ప్రభాకర్ యాదవ్ పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ 20 వేల విలువగల వైరును సమకూర్చుకొని సోమవారం అట్టి మైక్ సెట్ ను మాజీ ఎంపీపీ మరియు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఒగ్గు దామోదర్ చేతుల మీదుగా ఆవిష్కరించినట్లు తెలిపారు. గుట్టపై నుండి గ్రామపంచాయతీ వరకు మైక్ లు ఫిట్టింగ్ చేసి భక్తులకు, గ్రామస్తులకు అందుబాటులోకి తేవడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ ప్రధాన అర్చకులు, ఆలయ సిబ్బంది, మాజీ సర్పంచులు, ఏఎంసి డైరెక్టర్లు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

